# మేమంతా బీఆర్ఎస్ వెంటే..

**కాంగ్రెస్, బీజేపీలను వీడి కారెక్కుతున్న నేతలు..**

- దౌల్తాబాద్ మండలం బిచ్చాల్ గ్రామంలో హస్తం వీడి 120 మంది గులాబీ గూటికి
- కోస్గి మండలం గుండుమాల్‌లో కారెక్కిన 300 మంది ప్రతిపక్షాల నాయకులు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొడంగల్, షాద్‌నగర్, వికారాబాద్, తాండూరు ఎమ్మెల్యేలు నరేందర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, మెతుకు ఆనంద్, పంజుగుల రోహిత్‌రెడ్డి

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ వెంటే మేము సైతమంటూ ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలు రోజువారీగా బీఆర్ఎస్‌లో జోరుగా చేరుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో చేపట్టిన ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రజాసేవకు అంకితమవుతామని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. అభివృద్ధిని ఆకాంక్షించి గ్రామగ్రామాన బీఆర్ఎస్‌లో చేరుతుండడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరితమైన హామీల మాయాజాలంలో పడొద్దని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలోనే సమన్వయంతో ఉండి బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఎంత మంచి జరుగుతుందో ఆలోచించి ఎన్నుకోవాలని కోరారు.



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇంద్రానగర్ మాజీ ఉపసర్పంచ్, గాలిగూడ, కొండన్నగూడలోని వివిధ పార్టీల నాయకులు

## తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

**ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్‌రూరల్ :** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు వస్తుండడంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత తిరుగులేని మహాశక్తిగా మారిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి సర్పంచ్ నర్సింహ, చౌదరిగూడెం మండలం ఇంద్రానగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బాబు, గాలిగూడ, కొండన్నగూడకు చెందిన వివిధ పార్టీల నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీఅర్ఎస్‌లో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, చందూనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు**

**కొత్తూరు :** కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్ముల్‌నర్వ సీనియర్ నాయకుడు పోగుల వెంకటేశ్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు అభివృద్ధి చేయలేదో ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

## గులాబీ గళమే తెలంగాణకు బలం

**ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**ధారూరు :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఘనమైన అభివృద్ధి జరుగుతున్నదని, గులాబీ గళమే తెలంగాణకు బలమని, కార్యకర్తలే పార్టీ బలగమని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం ధారూరు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ యాదవ్, మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మధుకర్ రెడ్డి వారి అనుచరులు 40మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, వేణుగోపాల్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి చేరికలు**

**కోట్‌పల్లి/మర్పల్లి :** బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు గులాబీ కండువా కప్పుకుంటున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం కోట్‌పల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంపూర్ గ్రామంలో మర్పల్లి మండలం తుమ్మలపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు జయరాజ్, మల్ల య్య, ప్రశాంత్, వెంకటేశ్, పెంటయ్య, నర్సింహు లు, సతీశ్, నగేశ్, ఖాజా, మన్నె వెంకటేశ్, యాకూబ్, ప్రవీణ్, మోహన్, కుమార్, రాచయ్య వారి అనుచరులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నాయబ్ గౌడ్, మాజీ సర్పంచ్ దాసూగౌడ్, పట్లూర్ మాజీ ఎం పీటీసీ రవి, నాయకులు కర్నే రాజు, మశ్చేందర్, రాచి రెడ్డి, దత్తు, జయరాజ్, బస్వరాజ్, ప్రసాద్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను కాపాడుకుందాం

**ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్, అక్టోబరు 28 : అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు 120మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా సన్మానించి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ఎమ్మెల్యే పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో కొడంగల్ నియోజవకర్గ అభివృద్ధికి రూ.వందల కోట్ల నిధులు మంజూరు చేయడంతో ప్రతి గ్రామానికి రోడ్డు, తాగునీరు తదితర ఎన్నో సదుపాయాలు అందుబాటులోకి వచ్చినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, భగవంతుతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గుండుమాల్‌లో కాంగ్రెస్ ఖతం**


**కోస్గి :** కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకూ కనుమరుగైపోతున్నది. గుండుమాల్ మండలంలో 300మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు గుడిసె ఫకీరప్ప, వెంకటప్ప, దస్తప్ప, పెద్ద ఆశప్ప, లక్ష్మి, చిన్నప్ప, గోవిందమ్మ, రాయులు, శ్రీను, శాంతప్ప, ఆశమ్మ అంజిలయ్య, దస్తప్ప, కేశవులు, ఎర్ర జంగయ్య, చిన్న జంగయ్య, రవి, అనిత, కేశవులు, హన్మంతు, ఎల్లమ్మ, వెంకటేశ్, కిష్టయ్య, రంగయ్య, చిన్నమ్మ, చిన్నప్ప, లక్ష్మి, దడ పెంటప్ప, ఈశమ్మ, పద్మమ్మ, రాములు, కృష్ణయ్య, సుజాత, బండ్ల రాజు, మోహన్ చారి, సూరి, అంజయ్య, కృష్ణ, దడ శ్రీను, ఆశప్ప, సాయమ్మ , మంగమ్మ, సాయిలు, పవన్, జములమ్మ, వెంకటమ్మ, అంజిలమ్మ కాశప్ప తదితరులు పార్టీలో చేరారు. వారికి కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ, జడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతు రెడ్డి, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బిచ్చాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి**

బొంరాస్‌పేట : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో కార్యకర్తలు, నాయకుల చేరికలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారు. శనివారం మండలంలోని మదన్‌పల్లితండాకు చెందిన చందూలాల్, రాజూనాయక్, సీతారాం, దాంలా నాయక్, అమీన్‌బాబు, బలరాం, శీను, లాలు, చందూలాల్, నరేశ్, జయరాం, శీను, అనిల్ తదితరులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.



తాండూరు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

## బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**తాండూరు :** తాండూరు పట్టణం 12, 20వ వార్డులతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు శనివారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో తాండూరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల అనంతరం తాండూరుకు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు తమను ఆశీర్వదించాలని కోరారు.

## చేవెళ్ల పంచాయితీ కర్ణాటకకు..

**కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నేత రాచమొల్ల సిద్ధేశ్వర్**

మొయినాబాద్, అక్టోబర్ 28 : చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ టికెట్ కేటాయింపులో కాక చల్లారలేదు. చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ వ్యవహార శైలి కర్ణాటకకు చేరుకుంది. చేవెళ్ల టికెట్ కేటాయింపులో తీవ్ర అవకతవకలు జరిగాయని, టికెట్ కేటాయింపు విషయంలో అధిష్ఠానం పునరాలోచించేలా చర్యలు చేపట్టాలని చేవెళ్ల పీసీసీ సభ్యుడు రాచమొల్ల సిద్ధేశ్వర్ శనివారం కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సిద్ధేశ్వర్ శనివారం శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి చేవెళ్ల టికెట్ కేటాయింపుపై ఆయనకు వివరించినట్లు సమాచారం. చేవెళ్ల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన తనకు కాకుండా.. వేరే వ్యక్తికి టికెట్ కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. ఈ విషయంపై అధిష్ఠానం మరోసారి ఆలోచన చేయాలని కోరారు.



కాంగ్రెస్‌లో ఇలాంటి ఫిర్యాదులు , ఆరోపణల పర్వం కొనసాగుతుంటే చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్‌కు కష్టాలు తప్పవని.. బీఆర్ఎస్ పార్టీకి అనుకూలత ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధిష్ఠానం మరోసారి ఆలోచించాలి

**టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు దండెం రాంరెడ్డి**

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 28: 'ఎం' (మనీ) ఫార్ములాతోనే మల్‌రెడ్డి రంగారెడ్డి జిమ్మిక్కులు చేసి తనకు టికెట్ రాకుండా చేశాడని టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు దండెం రాంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్న కాంగ్రెస్ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి పేరును అధిష్ఠానం ఖరారు చేయడంతో ఆయన శనివారం తన అనుచరులు, మద్దతుదారులతో పెద్దఅంబర్‌పేటలోని నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా పనిచేస్తున్న కష్టపడే నాయకుడికి కాకుండా, మూడు సార్లు ఓడిపోయిన వ్యక్తికి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు అభ్యర్థుల జాబితాలో తన పేరే ఉన్నదని అన్నారు.

కానీ, మధ్యాహ్నం తర్వాత రంగారెడ్డి 'ఎం' ఫార్ములాను ఉపయోగించి, జిమ్మిక్కులు చేసి టికెట్ తెప్పించుకున్నాడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ విషయంలో పార్టీ అధిష్ఠానం పునరాలోచించాలని కోరారు. తన మద్దతుదారులపై సొంత పార్టీ నేతలే ఒత్తిళ్లు చేస్తున్నారని, దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అయినా తన వాళ్లకు ఎప్పుడూ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. సమావేశంలో పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దతుదారుల అభిప్రాయం తెలుసుకున్నారు.